


# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 01 సంచిక : 470 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.21.09.2025 పేజీలు :6 వెల : రూ.4

**రిపోర్టర్లు కావలెను**

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

**నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి**

# “సామాజిక సేవలో బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్ గారికి ప్రపంచ శాంతి ప్రతిభ అవార్డు లభించింది.”

“నేను చేసిన చిన్న సహాయం పేదవారికి గొప్ప ఓదార్పు ఇస్తుందని నాకు తెలుసు. పేదవాడు చిరునవ్వుతో జీవించడం ద్వారా నాకు లభించే ఆనందం అపారమైనది.”– బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్

ప్రపంచ శాంతి ప్రతిభ అవార్డుకు ఎంపిక కావడం మా కుటుంబానికి ఎంతో ఆనందంగా ఉంది : కుటుంబ సభ్యులు







**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మన నిత్యజీవితంలో కొంతమంది అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, సామాజిక నాయకులు, పెద్ద వ్యాపారవేత్తలు వంటి దయగల హృదయంతో ఉన్నవారు, సామాజికంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా వెనుకబడిన వారికి సహాయం చేయడానికి ముందుకు వస్తుంటారు. డబ్బు ఉన్నవారే కాకుండా సేవా భావం కలిగిన మధ్యతరగతి వారు కూడా కష్టాల్లో, నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి సహాయం చేస్తున్నారు. ఈ సహాయం డబ్బు రూపంలో కావచ్చు, వస్త్రాల రూపంలో కావచ్చు లేదా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే సేవగా ఉ ండవచ్చు. ఇలాంటివి ఎన్నో సామాజిక సేవలు ఉన్నాయి. మన పెద్దలు “మానవ సేవయే మాధవ సేవ” అని అన్నారనే మాట గుర్తుంచుకోవాలి. అలాగే “ఆపదలో ఉన్నవారిని ఆదుకొనేవాడే నిజమైన స్నేహితుడు” అని కూడా విన్నాము. సాటి మనిషికి సహాయం చేయడం అనేది దేవుని చిత్తాన్ని నెరవేర్చినట్లే అని చెబుతారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలను గుర్తించి కొందరికి సంస్థలు ఉత్తమ సేవా ప్రతిభ అవార్డులు ప్రదానం చేస్తాయి.


ఈ క్రమంలో, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం, చాంప్లా తండాకు చెందిన బిషప్ డా. పీటర్ నాయక్, పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు / చైర్మన్‌గా, దేశంలోని అనేక రాష్ట్రాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. తన ట్రస్ట్ ద్వారా, అలాగే వ్యక్తిగతంగా కూడా, ఆయన తెలంగాణ,




ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, జార?ండ్, రాజస్థాన్, బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పేద కుటుంబాలను సందర్శించి, వారికి నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించారు.

ప్రత్యేకంగా కరోనా మహమ్మారి సమయంలో రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని అనేక కుటుంబాలకు నిత్యావసర సరుకులు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఆయన సేవలు ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితం కాలేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా జాతీయ స్థాయిలో సేవలు అందించారు.

బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్ స్వస్థలం ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, చాంప్లా తండా. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడలో నివసిస్తున్నప్పటికీ,




ఆయన అనేక ప్రాంతాలకు వెళ్లి సామాజిక సేవలు చేస్తున్నారు.

ఇటీవల ఆయన చేసిన జాతీయ స్థాయి సేవలను మార్డ్ ఆర్గనైజేషన్ గుర్తించి, ఆయనకు ప్రపంచ శాంతి ప్రతిభ అవార్డుని ప్రదానం చేసింది. ఈ గుర్తింపు రావడం పట్ల డా. పీటర్ నాయక్, అలాగే ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో, ఈ నెల 18వ తేదీ గురువారం సాయంత్రం హైదరాబాద్ నాంపల్లి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మార్డ్ ఆర్గనైజేషన్ 28వ వార్షికోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవలు చేసిన వారితో పాటు కొంతమంది ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేశారు.

ఈ సందర్భంలో బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్ ప్రముఖ సినీ నటి రాగిణి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ఇంత గొప్ప వేదికలో, ఆమె చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించడం నాకు ఎంతో గర్వంగా ఉంది” అని తెలిపారు. అలాగే, ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించిన మార్డ్ ఆర్గనైజేషన్ వారికి, అలాగే తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన అందరికీ డా. పీటర్ నాయక్ లకావత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.










# కాళేశ్వరాన్ని కేసీఆర్ పై మోపుతున్న హరీష్ పీసీ ఘోష్ కమిషన్ కు కేసీఆర్ పేరే చెప్పారుకల్వకుంట్ల కవిత

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపణ పార్టీ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోలేదని వెల్లడి

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20 తెలంగాణలో కొత్త పార్టీ పెట్టే విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తండ్రి కేసీఆర్ లాగే వందలాది మందితో చర్చిస్తున్నానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరబోనని స్పష్టం చేసిన కవిత, తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతురిని తానేనని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2016లోనే కేటీఆర్‌ను అప్రమత్తం చేశానని, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రతి నిర్ణయం కేసీఆర్‌దేనని హరీష్ రావు పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారని ఆమె వెల్లడించారు. హరీష్ రావుపై కాళేశ్వరం విషయంలో తప్ప వేరే కోపం లేదని కవిత వివరించారు.



# మంత్రులు, న్యాయ నిపుణులతో నేడు సీఎం భేటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20**

స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై ఈ సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అందుబాటులో ఉన్న మంత్రులకు సమాచారం అందించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు గడువు దగ్గర పడుతుండటం, బీసీ రిజర్వేషన్ల అంశంలో న్యాయపరమైన ఇబ్బందులపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి న్యాయ నిపుణులు కూడా రావాలని CMO నుంచి సమాచారం ఇచ్చారు.

# 25 వేల పోస్ట్ లతో మెగా డి ఎస్ సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి

## తెలంగాణ ఉద్యమ కారుడు రామలింగం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న విద్య శాఖకు మంత్రిని ఎందుకు కేటాయించడం లేదు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు తక్షణమే మెగా డి ఎస్ సి నోటిఫికేషన్ జారీ చేయాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు రామలింగం డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ జాబ్ క్యాలండర్ ప్రకారం ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పిన వారు రెండు సంవత్సరాలు దగ్గర కావస్తున్న ఇప్పటి వరకు ఎ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు వారు 50వేల ఉద్యోగాలు ఇచ్చినం అని చెప్తున్న ఉద్యోగాలు గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ల ఆధారంగా ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు మీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీరు స్వయంగా ఇచ్చిన నోటిఫికేషన్ ఆర్ టీ సి లో మొన్న వేశారు అని గుర్తు చేశారు ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని వారు డిమాండ్ చేశారు గురుకులాల్లో పని చేస్తున్న ఔట్ అవుట్సోర్సింగ్ విభాగలో అనేక మందికి 6నెలలు గడిచిన వారికి జీతాలు ఇవ్వడం లేదు ప్రభుత్వం వెంటనే వీరికి జీతాలు చెలిచాలని అలాగే తక్షణమే మెగా డి ఎస్ సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# జాతీయస్థాయి క్రీడాకారులకు సన్మానం. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి గోపాలం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ,నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 షూటింగ్ బాల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా నుండి జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న 50 మంది షూటింగ్ బాల్ క్రీడాకారులను ఈ నెల 20న శ్రీ సత్యసాయి బాబా మందిరంలో శాలువా, మెమెంటో, మెడల్ అందజేసి ఘనంగా సన్మానించి, బి గోపాలం అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ జాతీయస్థాయిలో పాల్గొన్న బాల బాలికలు భవిష్యత్తులో జాతీయస్థాయిలో వారు పొందిన సర్టిఫికెట్స్ పై చదువుల కొరకు, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల కొరకు ఉపయోగపడతాయని, తల్లిదండ్రులు బాల బాలికలను క్రీడల వైపు మళ్ళించాలని, క్రీడల వలన సమాజంలో గౌరవము ,సంపూర్ణ ఆరోగ్యము, మానసిక ఉల్లాసము, బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో బాలబాలికలందరూ జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి షూటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొన్న 48 మంది బాలబాలికలను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, పి ఈ టి స్వప్న, అనిత, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణి ఆర్. స్వప్న, గోల్డ్ మెడల్స్ సాధించిన అనూష, దివ్య, ప్రవీణ, విద్య శ్రీ, పరిసరాములు, వెంకటేష్, రమేష్, త్రివేణి, శిరీష, శ్రీజ, నర్మదా, జ్యోతి, అంబిక, రాజేష్, రాధమ్మ ,తల్లిదండ్రులు, సంతోష, ఆంజనేయులు, యాదగిరి, నరేందర్, హనుమంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి క్రీడాకారులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును ఘనంగా సన్మానించారు. తమ పిల్లలకు, తమకు సన్మానం చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును తల్లిదండ్రులు అభినందించి, సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏయు ఇంజినీరింగ్ కాలేజీ హాస్టల్ వద్ద విద్యార్థినుల ఆందోళన

నివాస్ న్యూస్ ప్రతినిధి

విశాఖ: ఏయూ ఇంజనీరింగ్ కళాశాల సావిత్రి బాయి హాస్టల్ సమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ విద్యార్థిని నాయకులకు సమస్యలు చెప్పడానికి ప్రయత్నించిన హాస్టల్ విద్యార్థునులను బయటకు రాకుండా అక్కడ ఉండే యాజమాన్యం, హాస్టల్ వార్డెన్ అడ్డుకున్నారు. నిర్బంధం ఎక్కువైన తరుణంలో విద్యార్థులందరూ ఏకమై హాస్టల్ వార్డెన్స్ కు వ్యతిరేకంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని బైటాయించి నినాదాలు చేస్తూ హాస్టల్ వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయమని, విద్యార్థులపై నిర్బంధం ఆపాలని చెప్పి ఆంధ్ర యూనివర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆందోళన చేశారు. ఈ ఆందోళన ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కో కన్వీనర్ పి.ప్రగతి మాట్లాడుతూ విద్యార్థుల వద్ద వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ నాణ్యత లేని భోజనం పెడుతున్నారని, మంచి నీరుతో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని చెబుతున్న యూనివర్సిటీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హాస్టల్ యాజమాన్యానికి హెచ్చరించారు.

# బతుకు నేర్పేది బడి బతుకమ్మ

## తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



నివాస్. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. జక్లేర్. గ్రామం బతుకమ్మ అంటే బ్రతుకునిచ్చే అమ్మ అని అర్థం అందులో భాగంగానే బతకడానికి జీవితంలో ఉపయోగపడే బతుకు పాఠాలు నేర్పేది అమ్మ ఒడిలాంటిది బడి బతుకమ్మ అని తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం ఈనెల 21 నుంచి దసరా సెలవులను పాఠశాలలకు ప్రకటించడంతో శనివారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగని,తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి,నాగరికత, సాంప్రదాయాలను ఉట్టి పడేలా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని ప్రపంచ తెలుగు వారందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. బతుకు అంటే మహిళల%శీ%దరూ సంతోషంగా ప్రకృతిలో మమేకమై జరుపుకునే అద్భుతమైన పండుగని అన్నారు. బతుకమ్మ పండుగ వచ్చింది అంటే ఆడబిడ్డలకు ఎంతో సంతోషం కలుగుతుందని,దుర్గమ్మ అంటే ఆడపడుచు అని అందుకే బతుకమ్మను ప్రతి ఒక్క ఇంటి ఆడపడుచుగా భావిస్తారన్నారు. రకరకాల పువ్వులు కానుగ పూలు,తంగేడు పూలు, బంతిపూలు,చేమంతి పూలు,జిల్లేడి పూలు,గడ్డి పూలు కలిపి బతుకమ్మను పేర్చి శిఖరం లేదా శిగ మీద గుమ్మడి పువ్వు నుండి పసుపు కుంకుమలతో అలంకరిస్తారన్నారు. బతుకమ్మతో ఈ పూల పండుగని ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుపెట్టి సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని విద్యార్థులకు వివరించారు. తదుపరి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటలను పాడి,కోలాటాలు ఆడి,నృత్యాలు చేసి సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పండుగను విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భీ0రెడ్డి,ఉపాధ్యాయులు సిద్రాం, రాధిక ,ప్రభావతి, అరుణ,లక్ష్మీ,నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి

## సెయింట్ మేరీస్ హైస్కూల్లో పండుగ వాతావరణం దాండియా నృత్యాలతో విద్యార్థుల సందడి



నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని సెయింట్ మేరీస్ హైస్కూల్లో దసరా సెలవుల్లో భాగంగా ముందుగానే బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మ చుట్టూ దాండియా ఆడుతూ పండుగ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ, దసరా పండుగల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ మేరీ జాన్, హెచ్ఎం సిస్టర్ రూబీ,అసిస్టెంట్ హెచ్ఎం సిస్టర్ నిర్మల ,సిస్టర్ లిల్లీ డానియల్,సిస్టర్ ఉష, ఉపాధ్యాయులు వాసుకి,కమలశ్రీ, భూదేవి ,సంధ్య రాణి,కల్పన విద్యార్థులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

# తెలంగాణలో సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకత



నివాస్ న్యూస్ చంద్రుగొండ

తెలంగాణలో జరిగే కొన్ని ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి పాఠశాలలో ముందస్తు సంబరాలు నిర్వహించినట్లు హెచ్ ఎం రమేష్ తెలిపారు. ఈతెలంగాణలో సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక పండగ బతుకమ్మ. ఈ నేపథ్యంలో ఎంపీపీఎస్ బెండలపాడు పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను చేసుకున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాల వేడుకల నిర్వహణపై స్థానికులు విద్యార్థులను అభినందించారు . ఈ సందర్భంగా విద్యార్థుల ఆట,పాటలు అలరించాయి. ఈ కార్యక్రమాల్లో ప్రసాద్,రవి నాగేశ్వరావు,శ్రీను,నాగరాజు, మేరీ,స్థానిక మహిళలు, ఉపాధ్యాయులు,చిన్నారులు పాల్గొన్నారు.

# చిరంజీవి ఎం.డి. అఫాన్ జైదీకి డాక్టర్ దాసరి నారాయణరావు స్మారక జాతీయ అవార్డు



నివాస్ న్యూస్ కొత్తగూడెం

హైదరాబాద్ రవీంద్రభారతిలో ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన డాక్టర్ దాసరి నారాయణరావు స్మారక ప్రతిభా కళా సేవ సినీ అవార్డులు –2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేసిన వారిని గౌరవ డాక్టరేట్‌లు, ప్రతిభా అవార్డులతో సన్మానించారు.

ఈ సందర్భంలో భద్రాద్రి కొత్తగూడెంకి చెందిన చిన్నోడు, ప్రకృతి హరిత దీక్షుడు చిరంజీవి ఎం.డి.అఫాన్ జైదీకి డాక్టర్ దాసరి నారాయణరావు జాతీయ అవార్డు ప్రదానం చేశారు. ప్రకృతిని కాపాడకపోతే మనుషులు ఆక్సిజన్ సిలిండర్‌ను వీపుపై మోసుకోవాల్సి వస్తుందని అవగాహన కలిగించే వినూత్న ప్రచారాన్ని ఆయన చేపట్టారు. పచ్చని మొక్కలు నాటడమే కాకుండా,వాటిని సంరక్షించాల్సిన అవసరాన్ని వివరిస్తూ అఫాన్ జైదీ నగరంలో పలు ప్రదేశాల్లో ఆక్సిజన్ సిలిండర్‌తో ప్రచారం చేయడం విశేషమైంది.

అవార్డు స్వీకరించిన అనంతరం అఫాన్ జైదీ అతిథులకు పచ్చని మొక్కలను బహుమతిగా అందించి,ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను చాటారు. "పర్యావరణాన్ని కాపాడటం మన భవిష్యత్తును కాపాడినట్లే. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని" ఈ సందర్భంగా జైదీ పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే సమాజంలో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కలిగించేందుకు అఫాన్ చేస్తున్న కృషి భవిష్యత్తు తరాలకు ఆదర్శమని ప్రశంసించారు.

అఫాన్ జైదీని ప్రకృతి హరిత దీక్ష గౌరవ అధ్యక్షులు ఎం వి ఐ సంగం వెంకట పుల్లయ్య సలహాదారులు షేక్ దస్తగిరి, జాకీర్ హుస్సేన్,హరిబాబు, సుగుణరావు,లగడపాటి రమేష్ చంద్,గుండపనేని సతీష్, యంగ్ ఇండియన్ బాలు,ఇంగ్లీష్ మీడియా బాలు, ప్రకృతి ప్రేమికులు పారుల్, నైనికరజువా,కొచ్చర్ల కమలారాణి (యోగ గురువు) వంటి పలువురు అభినందనలు తెలిపారు.

అలాగే ఈ చిన్నోడికి ప్రేరణగా నిలిచిన "ప్రకృతి హరిత దీక్ష" మన్ కీ బాత్ కె.ఎన్. రాజశేఖర్,ఆయన తాత,నానమ్మలు రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు ముస్తాఫా,పర్వీన్, తల్లిదండ్రులు అమన్, రేష్మాలను సన్మాన వేదికపై అభినందించారు.

హైదరాబాద్ పట్టణంలో ప్రగతి భవన్ పరిసరాలు సహా అనేక ప్రాంతాల్లో పచ్చని మొక్కలతో పాటు ఆక్సిజన్ సిలిండర్‌ను వీపుపై మోసి చేసిన వినూత్న ప్రచారాన్ని చూసిన వేలాది మంది ప్రకృతిని కాపాడాల్సిన అవసరాన్ని గ్రహించారని అతిథులు తెలిపారు. చిన్న వయసులోనే ఇంత గొప్ప స్ఫూర్తిదాయకమైన కృషి చేయడం అఫాన్ జైదీని ప్రత్యేకంగా నిలిపిందని వారు అభినందించారు.

# ఏకశిల లో బతుకమ్మ సంబరాలు రెడ్డి కాలనీలోని ఏకశిల కాన్సెప్ట్ స్కూల్ లో







హనుమకొండ జిల్లా 20 న్యూస్ తెలంగాణ ఆడపడుచుల విశిష్ట పండుగైన బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. నేడు విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి సుందరంగా అలంకరించి పాఠశాల ఆవరణంలో బతుకమ్మ ఆటను చప్పట్లతో సంప్రదాయ ఉయ్యాల పాటలు ఆలపిస్తూ విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహల మద్య ప్రారంబించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను దాని నేపద్యాన్ని వివిధ రకాల పూలను వాటి వినియోగం వెనుక ఉన్న విశిష్టతను ఆరోగ్య విషయాలను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్న రెడ్డి , ఉపాధ్యాయులు శోభ, జయ, హరిత, పావని, విజయలక్ష్మి, సుకన్య విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# లంబాడీలు వలసవాదులు కాదు ఈ దేశానికి మూలవాసులు

## ఈ నెల 28న చలో మానుకోట- లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ, సభను జయప్రదం చేయండి





మహబూబాబాద్ జిల్లా 20 న్యూస్

ఎల్ – జె ఎ సి ఉమ్మడి జిల్లా కో కన్వీనర్‌లి అజ్మీరా వెంకట్ నాయక్ గూడూరు: ఈరోజు గూడూరు మండల కేంద్రంలో చలోమానుకోట లంబాడీల ఆత్మగౌరవ సభ ర్యాలీ సభను విజయవంతం చేయాలని లంబాడి బంజారాలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అజ్మీరా వెంకట్ నాయక్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే లంబాడీలకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్నది. అప్పటి బ్రిటిష్, నిజాం పాలన కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారు లంబాడీల చరిత్ర తెలియని కొంతమంది లంబాడీల వ్యతిరేక శక్తులు వారి వ్యక్తిగత స్వార్థం కోసం వారి యొక్క రాజకీయ లబ్ధి కోసం ఉద్దేశపూర్వకంగానే లంబాడీలపై దృశప్రచారం చేస్తున్నారు. లంబాడీల ఆత్మగౌరవాని కించపరుస్తున్నారు. అన్నదమ్ములు లాగా కలిసిమెలిసి ఉన్న లంబాడి, ఆదివాసి గిరిజన సోదరుల మధ్యలో చిచ్చుపెట్టి లేని పోనీ వైరం సృష్టిస్తున్నారని అన్నారు. వారి కుట్రలను తిప్పి కొట్టడానికి, లంబాడీల జీవన విధానాని, లంబాడీల చరిత్రను గిరిజన ఆదివాసి సోదరులతో పాటు యావత్ సమాజానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా పోరాటాల గడ్డ అయిన మానుకోటలో ఈనెల 28వ తేదీన వేల మందితో శాంతియుత ర్యాలీ మరియు సభను ఏర్పాటు చేయబోతున్నాం. ఈ సభకు గూడూరు లో ఉన్న ప్రతి తండా నుండి లంబాడీలు రాజకీయ పార్టీలకు అతీతంగా, వివిధ సంఘాలకు అతీతంగా స్వచ్ఛందంగా కదం తొక్కుతూ తండోపతండాలుగా మానుకోటకు తరలివచ్చి ఈ సభను విజయవంతం చేసి లంబాడీల ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ లంబాడి జేఏసీ నాయకులు భానోతు భాస్కర్ నాయక్ తేజావత్ మంగు నాయక్ భూక్యా సమ్మలల్ నాయక్ బాధవత్ ప్రదీప్ నాయక్ పంతుల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన నిరుద్యోగ యువతపై పోలీసు నిర్బంధం


సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా) : మంత్రి సంధ్యారాణి ఇంటి వద్ద నిరసన తెలిపేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గిరిజన నిరుద్యోగ యువత శనివారం వస్తుండగా పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని, జిఒ 3ను పునరుద్ధరణ చేయాలని కోరుతూ పాడేరు, అరకు ప్రాంతాల నుంచి ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ ఆధ్వర్యాన వాహనాల్లో భారీగా తరలి వస్తున్న వారిని ఎక్కడికక్కడే అడ్డుకున్నారు. స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ నాయకులు సాగిన ధర్మన్న పడాల్ సహా 20 మంది నిరుద్యోగ యువతీ, యువకులను పోలీసులు అరెస్టు చేశారు. మంత్రి సంధ్యారాణి ఇంటి వద్ద నిరసన తెలిపేందుకు అల్లూరి జిల్లా నుంచి గిరిజన నిరుద్యోగులు వాహనాల్లో బయలుదేరారు. సుంకీ, పి.కోనవలస చెక్‌పోస్టుల వద్ద పోలీసులు వారిని అడ్డుకొని బలవంతంగా వెనక్కి పంపేశారు.

## మాగనూర్ లో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి వాకిటి మధు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల కేంద్రంలో.ఘనంగా బతుకమ్మ సంబరాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరులో పాఠశాల చివరి పని దినం కావున నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థుల వివిధ రకాల బతుకమ్మల ను తయారుచేసి భక్తిశ్రద్ధలతో ఆట పా టలతో కోలాహలంగా పూజించుకోవడం జరిగింది కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్. మగనూర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మురళీధర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## భద్ర్రాద్రి రాముడిని దర్శించుకున్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శిలు



నివాస్ న్యూస్ భద్రాచలం

పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికైన అనంతరం మొదటిసారి భద్రాద్రి రాముడిని దర్శించుకున్న రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసరావు,పీజీహెచ్ఎం శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు క్షేమంగా ఉండాలని వారి సమస్యల పట్ల భద్రాద్రి శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని అన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా శాఖ పక్షాన గజమాలతో ఘనంగా సన్మానించారు.పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు పూనెం నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు,జిల్లా అసోసియేట్ అద్యక్షులు భాస్కర్, దశంబాబు,పటేల్, స్థానిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## శనివారం రోజుముంబై, గుజరాత్‌లో ప్రధాని మోదీ పర్యటన



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభించనున్న మోదీ ముంబై నుంచి గుజరాత్ వెళ్లనున్న ప్రధాని మోదీ రూ. 34,200 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన సముద్ర సే సమృద్ధి కార్యక్రమంలో పాల్గొననున్న మోదీ అనంతరం ధోలేరాలో ప్రధాని మోదీ ఏరియల్ సర్వే

## అమరావతి టీటీడీ పరకామణి సొమ్ము అవకతవకలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 2

గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లిన టీటీడీ పరకామణి సొమ్ము. నిందితుడు రవికుమార్‌పై అభియోగాలు కొట్టివేస్తూ లోక్ అదాలత్ తీర్పును నిలిపివేసిన హైకోర్టు. పూర్తి వివరాలతో విచారణ చేపట్టాల్సిందిగా సీఐడీకి ఆదేశం.

## అంచలంచెలుగా చేనేత నిర్వీర్యం

సత్తెనపల్లి : చేనేత రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంచలంచెలాగా నిర్వీర్యం చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో చేనేత రంగాన్ని పరిరక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాట కార్యచరణను రూపొందిస్తామని సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ చెప్పారు. స్థానిక ఫణిదం చేనేత సొసైటీ కాలనీలో సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.శివ దుర్గారావు అధ్యక్షతన శనివారం జరిగింది.

## నేను ఏ నిర్ణయం తీసుకున్నా దూరదృష్టితో ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలే తీసుకుంటా



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

గత 5 ఏళ్ళలో, రూపాయి ఖర్చు చేయకుండా, ఉండే ఆస్తులు, ప్రాజెక్ట్ లు అన్నీ తగలబెట్టారు. ఇప్పుడు మెడికల్ కాలేజీలతో ఉద్ధరించాం అని ఫేక్ చేస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పేమెంట్ సీట్లు తెచ్చింది వాళ్ళు. ఎవరిని మోసం చేస్తున్నారు ? పీపీపీ అంటే ప్రైవేటు వాళ్ళు నిర్వహిస్తారు, అది ప్రభుత్వ ఆస్తి. ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి. ఎవరికీ నష్టం ఉండదు. పీపీపీకి బెస్ట్ ఉదహరణ జేగురుపాడు పవర్ ప్లాంట్. %+ఎఖ% వాళ్లకు ఇచ్చాం. వాళ్ళు ప్రాజెక్ట్ కట్టారు, నిర్వహణ చేసారు, ఇప్పుడు ప్రభుత్వానికి అప్పచెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా, ఇప్పుడు అది ప్రభుత్వ ఆస్తి అయ్యింది. ప్రభుత్వమే ఇప్పుడు అది నిర్వహిస్తుంది. ప్రజలు ఇలాంటి ఫేక్ ప్రచారాలు చేసే వాళ్ళని నమ్మకూడదు.

## మంత్రులు, న్యాయ నిపుణులతో నేడు సీఎం భేటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై ఈ సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అందుబాటులో ఉన్న మంత్రులకు సమాచారం అందించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు గడువు దగ్గర పడుతుండటం, బీసీ రిజర్వేషన్ల అంశంలో న్యాయపరమైన ఇబ్బందులపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి న్యాయ నిపుణులు కూడా రావాలని.సీఎం ఓ నుంచి సమాచారం ఇచ్చారు.

## క్యాప్స్ గోల్డ్ కేసులో నాలుగోరోజు ఐటీ సోదాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

ఏపీ, తెలంగాణ, బెంగళూరు, ముంబైలో సోదాలు ఈ ఏడాది రూ.20 వేల కోట్లకు పైగా.. క్యాప్స్ గోల్డ్ బిజినెస్ చేసినట్టు గుర్తింపు క్యాప్స్ గోల్డ్ యజమానులు, బంధువుల ఇళ్లలోనూ సోదాలు రూ.50 లక్షలు, గోల్డ్ బిస్కెట్లు స్వాధీనం బ్యాంక్ లాకర్లను పరిశీలించిన ఐటీ అధికారులు ట్యాక్స్ చెల్లింపులపై ఇప్పటికే.. కంపెనీ డైరెక్టర్ చందా సుధీన్‌ను ఆరా తీసిన ఐటీ ఈరోజు చందా శ్రీనివాస్‌ను ప్రశ్నించనున్న అధికారులు

## రాజకీయాల్లో స్పేస్ ఇవ్వరు తొక్కుకుంటూ వెళ్లాల్సిందే కవిత




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

కాంగ్రెస్‌లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని కవిత అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు."కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను సంప్రదించలేదు.సీఎంఎందుకలా అంటున్నారో తెలియదు.. భయపడుతున్నారేమో?కాళేశ్వరంఅంశంలో తప్ప హరీశ్‌రావుపై నాకు వేరే కోపం లేదు. ఇరిగేషన్‌పై 2016లోనే కేటీఆర్‌కుసూచించాను. కిందిస్థాయి కమిటీ పరిశీలన, ఆమోదం లేకుండానే సీఎంకు ఫైళ్లు వెళ్లాయని చెప్పా. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఇంకా ఆలోచించలేదు. రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరు..తొక్కుకుంటూ వెళ్లాల్సిందే" అని తెలిపారు.

## తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహకరంగా అమెజాన్ ఇండియా సంస్థ మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రకటించింది. రాష్ట్రంలో కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, వివిధ వర్గాలకు మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను అమలు చేయనుంది.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

న్యూఢిల్లీలో పీఏఎఫ్ఐ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పలు ప్రముఖ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్త పెట్టుబడులను అన్వేషించడంతో పాటు ఇప్పటికే ఉన్న కార్యకలాపాలను విస్తరించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (పబ్లిక్ పాలసీ) చేతన్ కృష్ణ తో సమావేశం నిర్వహించారు. అమెరికా వెలుపల అమెజాన్‌కు అతిపెద్ద గ్లోబల్ కేంద్రాలలో తెలంగాణ ఒకటిగా ఉందని గుర్తు చేస్తూ, రాష్ట్రంతో తన నిబద్ధతను తిరిగి నొక్కిచెప్పింది.

అమెజాన్ ప్రకటించిన మూడు కార్యక్రమాలు

ఎగుమతిదారులకు మద్దతు: గ్లోబల్ ప్లాట్‌ఫామ్ ద్వారా తెలంగాణలోని చిన్న, మధ్య తరహా వ్యాపార విక్రేతలను ప్రోత్సహిస్తుంది. దీని ద్వారా ఎగుమతులు పెరుగుదల, వ్యాపార విస్తరణకు అవకాశం లభిస్తుంది.

మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత: అమెజాన్ సంస్థ కళాకార్ కార్యక్రమం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించడానికి అవకాశాలు కల్పిస్తుంది. ఇది మహిళా సాధికారతకు, ఆర్థిక పురోగతికి దోహదం చేస్తుంది. గిగ్ వర్కర్ల సంక్షేమం: తెలంగాణ ప్రభుత్వంతో కలిసి అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో 100 విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. వీటిలో అన్ని ప్లాట్‌ఫామ్‌ల గిగ్ వర్కర్లకు పార్కింగ్, మొబైల్ ఛార్జింగ్ స్టేషన్లు, ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి గదులు వంటి సౌకర్యాలు కల్పిస్తారు.

## అమరావతి భవిష్యత్తుకు అద్దం పట్టిన నారెడ్కో ప్రాపర్టీ ఫెస్టివల్

### పురపాలక శాఖ మంత్రి నారాయణ
### నగర వాసుల నుండి విశేష ఆదరణ చూరగొన్న స్థిరాస్తి ప్రదర్శన
### అమరావతి లో పెట్టుబడి కోసం ఇతర ప్రాంతాల నుంచి పలువురి ఆసక్తి

అమరావతి నివాస్ న్యూస్

సెప్టెంబర్ 20 అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదని, ఇది రేపటి రాజధాని నగర భవిష్యత్తు ఎలా ఉండబోతోందో చూపిస్తుందని మున్సిపల్ పరిపాలన మంత్రి డా. పి. నారాయణ అన్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ లో జరుగుతున్న అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్%-%2025 ను శుక్రవారం సందర్శించిన ఆయన అమరావతి మోడల్స్, ప్రాజెక్టులపై ఆకర్షణ వ్యక్తం చేశారు. నారాయణ మాట్లాడుతూ అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనుమతుల ప్రక్రియ సులభతరం చేశామని, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొచ్చామని తెలిపారు. రియల్ ఎస్టేట్ అంటే కేవలం భవనాలు కాదని, ఇది ఉపాధి కల్పిస్తుంది, ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుంది. అభివృద్ధి దిశగా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది అని స్పష్టం చేశారు. మంత్రి నారాయణ ప్రత్యేకంగా ఫెస్టివల్ లో ఏర్పాటు చేసిన మాలక్ష్మీ గ్రూప్ స్టాల్ ను ప్రారంభించారు. ఆయనతో పాటు సంస్థ సీఈఓ సందీప్ మండవ ఉన్నారు.

ఉదయం ఈ ప్రాపర్టీ ఫెస్టివల్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ, "సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకునే వారికి ఈ ప్రాపర్టీ షో గొప్ప వేదిక కానుందన్నారు. ఒకే



చోట ఇందరు బిల్డర్స్, డెవలపర్స్, బ్యాంకులు రావడం అరుదైన విషయ మన్నారు. అమరావతి రూపుదిద్దుకుంటున్న దిశలో ఈ ప్రదర్శన ఒక పెద్ద మైలురాయి అవుతుందని తెలిపారు. అమరావతి త్వరలోనే దేశంలోనే అందమైన నగరంగా నిలుస్తుందని ఇక్కడ పెట్టుబడి పెట్టే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని వివరించారు. "ఇప్పటికే నాలా చట్టం రద్దు చేసి బిల్డర్స్‌కు ఊరట కల్పించాం. రియల్ ఎస్టేట్ రంగానికి ఎదురయ్యే సమస్యలను నేను వ్యక్తిగతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తాను. ఈ రంగం జీడీపీ పెంపు, ఉపాధి అవకాశాల సృష్టి వంటి విషయాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే ఈ ఫెస్టివల్‌ను ప్రతి ఒక్కరూ తప్పకుండా సందర్శించాలి, ఈ ఫెస్టివల్ కేవలం స్థలాలు, ఇళ్లు కొనుగోలు కోసం కాదు. ఇది అమరావతి భవిష్యత్తుపై నమ్మకం ఉంచే వేదిక. అందరూ తప్పక విచ్చేసి ఉపయోగం పొందండి" అని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు.

నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్ మాట్లాడుతూ, అమరావతి దిశగా ఇది మైలురాయి అని అన్నారు. సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ అభివృద్ధి అనేక రంగాలకు ఊతమిస్తుందని చెప్పారు. ఫెస్టివల్ చైర్మన్ కిరణ్ పరుచూరి మాట్లాడుతూ, 100కి పైగా బిల్డర్స్, డెవలపర్స్, ఫైనాన్స్ సంస్థలు పాల్గొనడం ప్రత్యేకత అని చెప్పారు.

ఈ ఫెస్టివల్‌లో ప్రభుత్వ కాంప్లెక్సులు, రోడ్లు, బ్రిడ్జిలు, భవిష్యత్ ప్రాజెక్టుల మినియేచర్ మోడల్స్ ఆకర్షణగా నిలిచాయి. ప్రజలు అమరావతి మాస్టర్ ప్లాన్‌ను దగ్గరగా చూసే అవకాశం పొందుతున్నారు. సెల్ఫీ లు దిగుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## చర్లపల్లి రైల్వే స్టేషన్ లో మహిళల మృతదేహం కేసులో పురోగతి!

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 20 హైదరాబాద్ జిల్లాలోని చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఈ నెల 15వ తేదీ ఉదయం ఓ సంచిలో మూటకట్టిన మహిళ మృతదేహాన్ని ఓ వ్యక్తి ఆటోలో తీసుకువచ్చి చర్లపల్లి రైల్వే స్టేషన్ గోడ పక్కన పడవేసిన వ్యవహారంలో పోలీసులకు కీలక పురోగతి లభించింది. ఆమె ఒక పశ్చిమ బెంగాల్ కు చెందిన ప్రమీలగా హైదరాబాద్ పోలీసులు గుర్తించారు. పెళ్లి అయిన ప్రమీల.. గత కొన్నేళ్లుగా భర్తతో దూరంగా ఉంటున్న ట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ క్రమంలోనే తమ రాష్ట్రానికే చెందిన మరో యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ నగరంలోని కొండాపూర్ ప్రాంతంలో కలిసి నివాసం ఉంటున్నా రు. వారిద్దరి మధ్య గొడవలు తలెత్తగా.. ప్రమీలను చంపేసిన యువకుడు.. ఆమెను సంచిలో వేసుకుని కొండాపూర్ నుంచి ఆటోలో చర్లపల్లికి చేరుకుని.. అక్కడ వదిలేశాడు. ఆ తర్వాత



స్టేషన్ లోపలికి వెళ్లి బట్టలు మార్చుకుని.. అస్సాం వెళ్లినట్లు గుర్తించారు. దీంతో ఆ నిందితుడి కోసం స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసి పోలీసులు గాలింపు చేపట్టారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో సంచిలో మహిళ మృతదేహం లభ్యమైన కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# నూతనంగా అమలు కానున్న జి ఎస్ టి

| | | | |
|---|---|---|---|
| 78. | చెక్క/లోహం/వస్త్ర బొమ్మలు & బొమ్మలు (చన్నపట్నం , తంజావూరు, సావంత్వాడి మొదలైనవి) | 12% | 5% |
| 79. | బోర్డు ఆటలు (లూడో/క్యారమ్/చదరంగం/ప్లేయింగ్ కార్డ్స్) | 12% | 5% |
| 80. | సాధారణ శారీరక వ్యాయామం కోసం వస్తువులు మరియు పరికరాలు కాకుండా క్రీడా వస్తువులు | 12% | 5% |
| 81. | చేతిపనుల విగ్రహాలు & విగ్రహాలు (చెక్క/రాయి/లోహం) మరియు దీపాలు (పంచలోగంతో సహా) | 12% | 5% |
| 82. | ఇత్తడి/రాగి/అల్యూమినియం కళాకృతులు | 12% | 5% |
| 83. | పెయింటింగ్‌లు, శిల్పాలు | 12% | 5% |

*సెప్టెంబర్ 22 నుండి అమలు కానున్న నూతన జీఎస్టీ*

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

సెప్టెంబర్ 22 నుండి అమలు కానున్న నూతన జీఎస్టీ

# శ్రీ చైతన్య స్కూల్లో బతుకమ్మ సంబరాలు






నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం నగరం శ్రీ చైతన్య పాఠశాల ప్రీ ప్రైమరీ పిల్లలకు బతుకమ్మ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పిల్లలు ఉత్సాహంతో జరుపుకున్నారు ప్రతి విద్యార్థి తమ స్నేహితులతో కలిసి ఆనందంగా ఆటలాడారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ గారు,డైరెక్టర్ శ్రీ విద్యా గారు, డీజీఎం చేతన్ గారు , ప్రిన్సిపాల్ రవి గారు, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి గారు, పి పి టి ఇంచార్జ్ స్వాతి గారు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# భార్యతో గొడవ.. చిన్నారిని చంపిన తండ్రి



సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

భార్యభర్తల మధ్య విభేదాలు ఏడాది వయసున్న చిన్నారిని బలి తీసుకున్న విషాద ఘటన సూర్యాపేట జిల్లా నాగారంలో చోటు చేసుకుంది. కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్‌కు నాగమణితో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి భార్యతో గొడవ పడుతుండగా చిన్నారి భవిజ్ఞ(1) భయంతో ఏడ్చింది. అసహనానికి గురైన తండ్రి చిన్నారి కాళ్లు పట్టుకొని రెండుసార్లు నేలకేసి బాదాడు. తీవ్రంగా గాయపడిన చిన్నారిని ఆసుపత్రికి తరలించిగా.. చికిత్స పొందుతూ మరణించింది.

# బతుకమ్మ2025 తీరొక్క పూలతో ఊరంతా పండగ బతుకమ్మ సంబురాలు ఎప్పటి నుంచి




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

బతుకమ్మ2025తెలంగాణ పుడమి ఒడిలో పురుడుపోసుకున్న పూలను పూజించే పండగే బతుకమ్మపండగ. ఈ పండగ ఆడబిడ్డల ఆత్మ గౌరవం, ఆత్మీయ సమ్మేళనానికి ప్రతీక. ప్రకృతితో మమేకమై జరుగుపుకునే బతుకమ్మ పండగను చిన్నా పెద్దా తేడా లేకుండా ఆడుతూ పాడుతూ ఘనంగా జరుపుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామం ఈ సమయంలో కోలాహలంగా కనిపిస్తుంది. 21వ తేదీ నుంచి బతుకమ్మ సంబరాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈ పండగ విశిష్టతను గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం బతుకమ్మ పండగను ఆశ్వయుజ మాస శుద్ధ అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ కాలంలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ముఖ్యంగా గునుగు , చామంతి, తంగేడు, ఎర్ర గన్నేరు, బంతి పూలను బతుకమ్మ తయారు చేయడంలో వాడతారు. బతుకమ్మ తయారు చేయడానికి గుమ్మడి ఆకులను పళ్లెంలో వేసి వాటిపై అందంగా పూలను పేరుస్తారు. చివరగా.. మధ్యలో పసుపుతో తయారు చేసిన గౌరమ్మను ఉంచుతారు. గౌరమ్మను దేవతగా భావిస్తారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో 7,267 పోస్టులకు నోటిఫికేషన్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్–టీచింగ్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 7,267 టీచర్, నాన్ టీచర్ పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 19వ తేదీ నుంచి అక్టోబర్ 23 వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకోవచ్చు.

పోస్టుల వివరాలు

ప్రిన్సిపల్ పోస్టుల సంఖ్య: 225

పీజీటీ పోస్టుల సంఖ్య: 1,460

హాస్టల్ వార్డెన్ (మేల్) పోస్టుల సంఖ్య: 346

జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ (క్లర్క్) పోస్టుల సంఖ్య: 228

అకౌంటెంట్ పోస్టుల సంఖ్య: 61

స్టాఫ్ నర్స్ (ఫీమేల్) పోస్టుల సంఖ్య: 550

టీజీటీ పోస్టుల సంఖ్య: 3,962

హాస్టల్ వార్డెన్ (ఫీమేల్) పోస్టుల సంఖ్య: 289

ల్యాబ్ అటెండెంట్ పోస్టుల సంఖ్య: 146

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో పీజీ, బీఈడీ, డిగ్రీ, బీఎస్సీ నర్సింగ్, ఇంటర్, టెన్త్, డిప్లొమాలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితి ప్రిన్సిపల్ పోస్టులకు 50 ఏళు ,, పీజీటీకి 40 ఏళ్లు, టీజీటీకి 35 ఏళ్లు, అకౌంటెంట్‌కు 30 ఏళ్లు, ల్యాబ్ అటెండెంట్‌కు 30 ఏళ్లు, హాస్టల్ వార్డెన్, ఫీమేల్ స్టాఫ్ నర్స్‌కు 35 ఏళ్లు, జూనియర్ సెక్రటేరియట్ అటెండెంట్‌కు 30 ఏళ్లుగా నిర్ణయించారు.

ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ఆధారంగా అక్టోబర్ 23, 2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జన రల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ప్రిన్సిపల్ పోస్టుకు రూ. 2,500, టీజీటీ, పీజీటీ పోస్టులకు రూ. 2,000, నాన్–టీచింగ్ పోస్టులకు రూ. 1,500, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్, మహిళా అభ్యర్థులకు రూ. 500 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది.

రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి ఈ కింది విధంగా జీతభత్యాలు



చెల్లిస్తారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు

ఆయా పోస్టులకు నెల జీతం ఎలా ఉంటుందంటే..

ప్రిన్సిపల్ పోస్టులకు రూ. 78,800 నుంచి రూ. 2,09,200 వరకు

పీజీటీ పోస్టులకు రూ. 47,600 నుంచి రూ. 1,51,100 వరకు....

టీజీటీ పోస్టులకు రూ. 44,900 నుంచి రూ. 1,42,400 వరకు

అకౌంటెంట్ పోస్టులకు రూ. 35,400 నుంచి రూ. 1,12,400 వరకు

ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు రూ. 18,000 నుంచి రూ. 56,900 వరకు

హాస్టల్ వార్డెన్ పోస్టులకు రూ. 29,200 నుంచి రూ. 92,300 వరకు

ఫీమేల్ స్టాఫ్ నర్స్ పోస్టులకు రూ. 29,200 నుంచి రూ. 92,300 వరకు

జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ పోస్టులకు రూ. 19,900 నుంచి రూ. 63,200 వరకు ఉంటుంది.

# తెలుగు రాష్ట్రాల్లో 25 పార్టీలపై ఎన్నికల సంఘం వేటు




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

ఏపీలో 17, తెలంగాణలో 8 పార్టీలను తొలగించిన ఎన్నికల సంఘం తెలంగాణలో జయప్రకాశ్ నారాయణ్ లోక్‌సత్తా పార్టీపై వేటు గత రెండు నెలల్లో మొత్తం 808 పార్టీల గుర్తింపు రద్దు క్రియాశీలకంగా లేకపోవడమే ప్రధాన కారణంగా వెల్లడి దేశవ్యాప్తంగా 474 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. భద్రతా బలగాలకు చిక్కిన ఉగ్రవాదులు






హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20

జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ జవానుకు గాయాలు నలుగురు ఉగ్రవాదులను బలగాలు చుట్టుముట్టినట్లు సమాచారం

# తిరుపతి లీలామహల్ జంక్షన్ అమెరికన్ బార్ వద్ద అల్లరి మూకల వెకిలి చేష్టలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

రోడ్డుపై వెళ్తున్న తల్లి కూతురును టీజింగ్ చేసి అసభ్యకరంగా వ్యవహరించిన పోకిరీలు మత్తులో వీరవిహారం చేయడంతో భయంతో తల్లితో కలిసి పరుగులు పెట్టిన యువతి ఆరుగురు యువకుల్లో ముగ్గుర్ని పట్టుకొని దేహశుద్ధి చేసిన స్థానికులు, పోలీసులు ముగ్గురు యువకులు టీడీపీ నేత జేబీ శ్రీనివాస్ అనుచరులంటూ ప్రచారం.. ఆరుగురు యువకుల్లో ముగ్గురు పరారీ కాగా మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలింపు

# అంచలంచెలుగా చేనేత నిర్వీర్యం

సత్తెనపల్లి : చేనేత రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంచలంచెలాగా నిర్వీర్యం చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో చేనేత రంగాన్ని పరిరక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాట కార్యచరణను రూపొందిస్తామని సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ చెప్పారు. స్థానిక ఫణిదం చేనేత సొసైటీ కాలనీలో సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.శివ దుర్గారావు అధ్యక్షతన శనివారం జరిగింది. బాలకృష్ణ మాట్లాడుతూ వచ్చేనెల 6, 7 తేదీల్లో సంఘం 11వ రాష్ట్ర మహాసభ సత్తెనపల్లిలో నిర్వహిస్తామని, పోరాట కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. చేనేత రంగాన్ని కాపాడుతామనే హామీని సిఎం చంద్రబాబు విస్మరించడమే కాకుండా మరింత ధ్వంసం చేసే విధానాలు అనుసరిస్తున్నారని విమర్శించారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలుకు నోచలేదని, మరోవైపు పవర్ లూమ్ మగ్గాల యజమానులకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తామంటున్నారని అన్నారు.

# హెచ్-1బీ వీసా 1,00,000 డాలర్లు పెంచిన ట్రంప్ సర్కార్?

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 20అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయులకు బిగ్ షాకిచ్చాడు. హెచ్-1బీ వీసాల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నారు. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. డొనాల్డ్ ట్రంప్ తాజా నిర్ణయంతో అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణుల ను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో ఉద్యోగాలు చేయాలని కలలు కంటున్న భారతీయులపై పిడుగు పాటులా పరిణమించిందనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.

ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించడం జరిగింది. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరిం చాం అని అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్ట్ లుట్నిక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాక.. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలో గొప్ప యూనివర్శిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి.

మన ఉద్యోగాలను కొల్లగొ డుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండి అంటూ హొవార్డ్ లుట్నిక్




పేర్కొన్నా రు.భారతీయ నిపుణులకే ఎక్కువ ఎఫెక్ట్..

1990లో హెచ్-1బీ వీసా అమల్లోకి తీసుకొచ్చారు.

యూఎస్‌లోని టెక్నాలజీ కంపెనీలు అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం ఈ వీసాలను జారీ చేస్తాయి. వీటిని మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. హెచ్-1బీ వీసా దారుల్లో భారతదేశం 71శాతం వాటా కలిగి ఉంది. చైనా 11.7శాతం వాటా కలిగి ఉంది. ప్రస్తుతం హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది.

అమెరికా ప్రతీయేటా 85వేల వీసాలను లాటరీ విధానం ద్వారా జారీ చేస్తోంది. లాటరీ ప్రక్రియకు 215డాలర్లు రిజిస్ట్రేషన్ ఫీజు, ఫారమ్ 1-129కోసం 780 డాలర్లు పిటిషన్ దాఖలు ఫీజు, ఇతర ఖర్చు లతో పాటు ఉన్నాయి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. అయితే, ప్రస్తుతం ట్రంప్ తీసుకున్న నిర్ణయం దిగ్గజ కంపెనీలపై పెనుభారం పడనుంది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గోల్డ్ కార్డునుసైతం ప్రకటిం చారు. దీనికి 10లక్షల డాలర్లుగా నిర్ణయించారు. ఈ గోల్డ్ కార్డు ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది.

పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లిం పులకు గోల్డ్ కార్డు నిధులు వినియోగించనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు.

# నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ రెడీ

**విజయవంతంగా ట్రయల్ రన్**
**త్వరలోనే ప్రారంభించేందుకుబి ఏర్పాట్లు**
**కేసీఆర్ హయాంలో అంకురార్పణ**
**తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు**
**62 ఎకరాల్లో 300 కోట్లతో నిర్మాణం**
**నిరంతరం పర్యవేక్షించిన హరీశ్‌రావు**
**సిద్దిపేట జిల్లాలో 13,420 ఎకరాల్లో సాగు చేసిన 4,051 మంది రైతులు**
**కేసీఆర్ ప్రోత్సాహంతో ఏటేటా పెరిగిన సాగు**
**రైతుల చేతికి 2,350 టన్నుల తొలి పంట**
**820 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 4 కోట్లు**
**ఆయిల్‌పామ్ రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు**
**ట్రయల్ రన్ సక్సెస్ పట్ల హరీశ్‌రావు హర్షం**



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20 : కేసీఆర్ మరో కల సాకారమైంది. సిద్దిపేట జిల్లా నర్మెట శివార్లలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి శుక్రవారం ట్రయల్స్‌ను విజయవంతంగా నిర్వహించారు. మలేషియా నుంచి వచ్చిన అంతర్జాతీయ కన్సల్టెంట్ శ్రీహజ్‌నాన్ రెండు రోజుల పర్యటనలో భాగంగా ఫ్యాక్టరీలోని అన్ని యంత్రాలను పరిశీలించి ట్రయల్ రన్ నిర్వహించారు. ట్రయల్ రన్‌లో కిరణ్‌కుమార్ (ఓఎస్‌డీ) శ్రీకాంత్‌రెడ్డి (ప్రాజెక్టు మెనేజర్),ప్రణేశ్‌గౌడ్ ( ఫ్యాక్టరీ ఇన్‌చార్జి) ప్రియానిక్ ఇండియా కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు. త్వరలో ఫ్యాక్టరీ ప్రారంభం కానున్నది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అంకురార్పణ జరిగిన ఈ ఫ్యాక్టరీ.. మాజీ మంత్రి హరీశ్‌రావు నిరంతర పర్యవేక్షణ, దిశానిర్దేశంతో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసుకున్నది. సిద్దిపేట జిల్లా నర్మెట గ్రామ శివారులో 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు చివరి దశకు చేరుకున్నాయి.

దీంతో శుక్రవారం ట్రయల్స్ నిర్వహించారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి 2022 ఏప్రిల్ 13న అప్పటి మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, హరీశ్‌రావు కలిసి భూమిపూజ చేశారు. త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసి ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించి వేగవంతం చేయించారు. తొలి నాలుగేండ్ల పంటల దిగుబడి చేతికి రావడంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నర్మెటలోనే ఆయిల్‌పామ్ గెలలను కొనుగోలు చేయించారు. రైతులు తమ పంట దిగుబడిని తీసుకొచ్చి నర్మెట ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటుచేసిన వేబ్రిడ్జి వద్ద తూకం వేస్తున్నారు. ఇప్పటికే 820 మంది రైతులు తమ 2,350 టన్నుల పంటను అమ్ముకున్నారు. ఇందుకుగాను దాదాపు రూ.నాలుగు కోట్లు రైతుల ఖాతాలో జమయ్యాయి. ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పంటను అశ్వారావుపేట ఫ్యాక్టరీకి తరలించి అక్కడ ప్రాసెస్ చేస్తున్నారు. రైతుల పొలాల నుంచి నర్మెట ఫ్యాక్టరీ వరకు తీసుకొనిరావడానికి అవసరమైన రవాణ ఖర్చును కూడా ఆయిల్‌ఫెడ్ భరిస్తున్నది.

అత్యాధునిక టెక్నాలజీ

నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని అన్ని వసతులతో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి నిర్మించారు. ఈ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాకుండా, రిఫైనరీని కూడా పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇకడినుంచే నేరుగా మారెట్లోకి పంపించేవిధంగా ఏర్పాట్లుచేశారు. నాలుగు మెగావాట్ల సెల్ఫ్ జనరేషన్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని కూడా నెలకొల్పారు. ఇక్కడ వాడిన నీటిని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా రీ సైకిల్ చేసే ఏర్పాట్లున్నాయి. 10 కోట్ల లీటర్ల సామర్థ్యం ఉన్న వాటర్ స్టోరేజీ ట్యాంకును ఏర్పాటుచేశారు. ఈ ఫ్యాక్టరీలో తొలుత గంటకు 30 టన్నుల గెలలను క్రషింగ్ చేసే సామర్థ్యం ఉన్నది. గెలల పరిమాణం పెరుగుతున్న కొద్దీ క్రషింగ్ సామర్థ్యాన్ని గంటకు 120 టన్నులకు పెంచుకునే అవకాశం ఉన్నది. భారతదేశంలోనే గంటకు 120 టన్నుల గెలలను క్రషింగ్ చేసే సామర్థ్యం ఉన్న తొలి ఫ్యాక్టరీ ఇదే కావడం విశేషం. ప్రస్తుతం ఇక్కడ మూడు వేబ్రిడ్జీలు, ప్రహారీగోడ, పరిపాలన భవనం, మెకానికల్ పనులు పూర్తి కావచ్చాయి.

నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ భవిష్యత్తులో సిద్దిపేట జిల్లాలోని ఆయిల్‌పామ్ గెలలను మాత్రమే కాకుండా, సమీప జిల్లాలైన జనగామ, మహబూబాబాద్, జోగుళాంబ గద్వాల, నారాయణపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల నుంచి వచ్చే ఆయిల్‌పామ్ గెలలను కూడా ప్రాసెస్ చేయడానికి అవసరమైన సామర్థ్యంతో దీనిని నిర్మించడం మరో విశేషం. ఈ ఫ్యాక్టరీతో అనేక ప్రయోజనాలున్నాయి. ఇక్కడే వంటనూనె తయారుచేస్తారు. ఆయిల్‌పామ్ కాయల నుంచి వచ్చే పీచుతో పరుపులను తయారుచేస్తారు. వ్యర్థాలను చేపలకు ఆహారం, ఎరువు, బయోగ్యాస్ ఉత్పత్తికి ఉపయోగిస్తారు. ఈ ఫ్యాక్టరీ వల్ల ఇక్కడి రైతులకు ప్రయోజనం కలగడంతోపాటు ప్రత్యక్షంగా పరోక్షంగా వెయ్యి మందికిపైగా ఉపాధి లభిస్తుంది.

ఆయిల్‌పామ్ రైతులకు కొత్త వెలుగులు బీ సంతోషం వ్యక్తం చేసిన హరీశ్‌రావు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట వద్ద ఏర్పాటుచేసిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలో ట్రయల్స్ విజయవంతం కావడంతో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సంతోషం వ్యక్తంచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంకురార్పణ జరిగిన ఆయిల్‌పామ్ కర్మాగారం ప్రస్తుతం ప్రారంభ దశకు చేరడం చిరస్మరణీయ ఘట్టం అని పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా పండుగ వేళ ఆయిల్‌పామ్ రైతుల్లో కొత్త వెలుగులు నింపుతున్నదని సంతోషం వ్యక్తంచేశారు. ఆయిల్‌పామ్ సాగుచేయడానికి ముందుకు వచ్చే రైతుల్లో నమ్మకం పెరిగిందని తెలిపారు. ఒకవైపు ఆయిల్‌పామ్ సాగు, మరోవైపు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నదని పేర్కొన్నారు. రైతుల కల సాకారం చేశామని, చరిత్రలో నిలిచిపోయేలా పనిచేయడం గొప్ప సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు.. ఫ్యాక్టరీ మరి కొద్దిరోజుల్లోనే అందుబాటులోకి వచ్చి రైతులకు లాభాలు ఇస్తుందని ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భంగా ఆయిల్‌పామ్ రైతులకు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలోని విభాగాలు
క్రూడ్ పామాయిల్ మిల్లు
పామ్ కెర్నల్ ఆయిల్ మిల్లు
విద్యుత్తు ఉత్పత్తి కోసం కో జనరేషన్ ప్లాంట్
వ్యర్థాల రీసైక్లింగ్ కోసం కండెన్సేషన్ ప్లాంటు
క్రూడ్ పామాయిల్ రిఫైనరీ మిల్లు

అత్యాధునిక టెక్నాలజీ

నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని అన్ని వసతులతో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి నిర్మించారు.

ఈ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాకుండా, రిఫైనరీని కూడా పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇకడినుంచే నేరుగా మారెట్లోకి పంపించేవిధంగా ఏర్పాట్లుచేశారు. నాలుగు మెగావాట్ల సెల్ఫ్ జనరేషన్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని కూడా నెలకొల్పారు. ఇక్కడ వాడిన నీటిని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా రీ సైకిల్ చేసే ఏర్పాట్లున్నాయి. 10 కోట్ల లీటర్ల సామర్థ్యం ఉన్న వాటర్ స్టోరేజీ ట్యాంకును ఏర్పాటుచేశారు. ఈ ఫ్యాక్టరీలో తొలుత గంటకు 30 టన్నుల గెలలను క్రషింగ్ చేసే సామర్థ్యం ఉన్నది. గెలల పరిమాణం పెరుగుతున్న కొద్దీ క్రషింగ్ సామర్థ్యాన్ని గంటకు 120 టన్నులకు పెంచుకునే అవకాశం ఉన్నది. భారతదేశంలోనే గంటకు 120 టన్నుల గెలలను క్రషింగ్ చేసే సామర్థ్యం ఉన్న తొలి ఫ్యాక్టరీ ఇదే కావడం విశేషం. ప్రస్తుతం ఇక్కడ మూడు వేబ్రిడ్జీలు, ప్రహారీగోడ, పరిపాలన భవనం, మెకానికల్ పనులు పూర్తి కావచ్చాయి.

నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ భవిష్యత్తులో సిద్దిపేట జిల్లాలోని ఆయిల్‌పామ్ గెలలను మాత్రమే కాకుండా, సమీప జిల్లాలైన జనగామ, మహబూబాబాద్, జోగుళాంబ గద్వాల, నారాయణపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల నుంచి వచ్చే ఆయిల్‌పామ్ గెలలను కూడా ప్రాసెస్ చేయడానికి అవసరమైన సామర్థ్యంతో దీనిని నిర్మించడం మరో విశేషం. ఈ ఫ్యాక్టరీతో అనేక ప్రయోజనాలున్నాయి. ఇక్కడే వంటనూనె తయారుచేస్తారు. ఆయిల్‌పామ్ కాయల నుంచి వచ్చే పీచుతో పరుపులను తయారుచేస్తారు. వ్యర్థాలను చేపలకు ఆహారం, ఎరువు, బయోగ్యాస్ ఉత్పత్తికి ఉపయోగిస్తారు. ఈ ఫ్యాక్టరీ వల్ల ఇక్కడి రైతులకు ప్రయోజనం కలగడంతోపాటు ప్రత్యక్షంగా పరోక్షంగా వెయ్యి మందికిపైగా ఉపాధి లభిస్తుంది.

ఆయిల్‌పామ్ రైతులకు కొత్త వెలుగులు బీ సంతోషం వ్యక్తం చేసిన హరీశ్‌రావు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట వద్ద ఏర్పాటుచేసిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలో ట్రయల్స్ విజయవంతం కావడంతో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సంతోషం వ్యక్తంచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంకురార్పణ జరిగిన ఆయిల్‌పామ్ కర్మాగారం ప్రస్తుతం ప్రారంభ దశకు చేరడం చిరస్మరణీయ ఘట్టం అని పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా పండుగ వేళ ఆయిల్‌పామ్ రైతుల్లో కొత్త వెలుగులు నింపుతున్నదని సంతోషం వ్యక్తంచేశారు. ఆయిల్‌పామ్ సాగుచేయడానికి ముందుకు వచ్చే రైతుల్లో నమ్మకం పెరిగిందని తెలిపారు. ఒకవైపు ఆయిల్‌పామ్ సాగు, మరోవైపు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నదని పేర్కొన్నారు. రైతుల కల సాకారం చేశామని, చరిత్రలో నిలిచిపోయేలా పనిచేయడం గొప్ప సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు.. ఫ్యాక్టరీ మరి కొద్దిరోజుల్లోనే అందుబాటులోకి వచ్చి రైతులకు లాభాలు ఇస్తుందని ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భంగా ఆయిల్‌పామ్ రైతులకు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలోని విభాగాలుబి
క్రూడ్ పామాయిల్ మిల్లుబి
పామ్ కెర్నల్ ఆయిల్ మిల్లుబి
విద్యుత్తు ఉత్పత్తి కోసం కో జనరేషన్ ప్లాంట్‌బి
వ్యర్థాల రీసైక్లింగ్ కోసం కండెన్సేషన్ ప్లాంటు
క్రూడ్ పామాయిల్ రిఫైనరీ మిల్లుబి
ఇతర మిల్లింగ్ పనులు
ఫ్యాకరీనిర్మాణం ఇలా..
కేసీఆర్ ప్రభుత్వం వెచ్చించిన మొత్తం బీ రూ.300 కోట్లు
ఫ్యాకరీ నిర్మాణ విస్తీర్ణం బీ 62 ఎకరాలు ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యం
40 వేల ఎకరాల్లో దిగుబడి
రిజర్వాయర్ సామర్థ్యం బీ 10 కోట్ల లీటర్లు మిల్లింగ్ పనులు
ఫ్యాకరీనిర్మాణం ఇలా..
కేసీఆర్ ప్రభుత్వం వెచ్చించిన మొత్తం బీ రూ.300 కోట్లు
ఫ్యాకరీ నిర్మాణ విస్తీర్ణం బీ 62 ఎకరాలు ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యం
40 వేల ఎకరాల్లో దిగుబడి
రిజర్వాయర్ సామర్థ్యం బీ 10 కోట్ల లీటర్లు

# దసరా వేడుక..ఓ సెక్యులర్ ఈవెంట్ సుప్రీంకోర్టు

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**
**మైసూరు ఉత్సవాలకు ముస్తాక్?కు ఆహ్వానంపై దాఖలైన పిటిషన్? కొట్టివేత**




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20
సర్కారు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా వేడుకలను ఓ సెక్యులర్? ఈవెంట్‌గా చూడాలని సుప్రీంకోర్టు వెల్లడించింది. కర్నాటక రాష్ట్రంలో మైసూరు దసరా ఉత్సవాల ప్రారంభోత్సవానికి ఇంటర్నేషనల్? బుకర్ ప్రైజ్?విన్నర్, కన్నడ రచయిత్రి బాను ముస్తాక్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది.

ఈ పిటిషన్లపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్? తరఫు లాయర్? వాదిస్తూ.. వేడుకల ప్రారంభోత్సవంపై ఎలాంటి వివాదం లేదని, కానీ.. ఈ సందర్భంగా చాముండేశ్వరి దేవత విగ్రహానికి పూలమాల వేయాల్సి ఉంటుందని, వేదాలను పఠించాలని తెలిపారు.

ఇది మతపరమైన కార్యక్రమమని, దీన్ని ప్రారంభించడానికి బాను ముస్తాక్ తగిన వారు కాదని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ఇది ప్రైవేట్? కార్యక్రమం కాదని, ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపింది. దసరా ఓ సెక్యులర్? ఈవెంట్? అని పేర్కొన్నది. ఇలాంటి కార్యక్రమాల్లో రాష్ట్రం ఏ,బీ, సీల మధ్య భేదం చూపలేదని తెలిపింది.

సామాజిక సేవ చేస్తే మీకేంటి సమస్య?

విదేశీ విరాళాల (నియంత్రణ) చట్టం- 2010 (ఎఫ్‌సీఆర్?ఏ చట్టం) కింద ఒక సంస్థ రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించాలని మద్రాస్? హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది.

ఈ పిటిషన్‌పైజస్టిస్? విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.


విదేశీ విరాళాల దుర్వినియోగం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని, సంస్థను మరింత ఇబ్బంది పెట్టవద్దని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ స్పష్టం చేసింది. వారు సామాజిక సేవ చేస్తుంటే మీకేంటి సమస్య అని కేంద్ర సర్కారుపై మండిపడింది.

# ఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20
అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి పలు సూచనలు చేయనున్న సీఎం అక్కడే అభివృద్ధిపై సమీక్షించి డిజైన్లను ఖరారు చేయనున్న సీఎం శనివారం మేడారం అభివృద్ధి ప్రణాళికపై ఐ సి సి సి లో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు

# ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





భద్రాచలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 20 దుమ్ముగూడెం మండలం, చిన్న బండి రేవు గ్రామంలో మరియు సీతారాంపురం ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చి వారి చిత్రపటాలకి పూలమాల వేసి నివాళు లర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ఏకధాటిగా జోరువాన

నివాస్ న్యూస్ ప్రతినిధి

గుంటూరు : బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు రెండు గంటల పాటు కుండపోతగా వర్షం కురవడంతో రహదారులన్నీ చెరువులయ్యాయి. పలుచోట్ల చెట్లు విరిగి పడ్డాయి. ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాల్లోకి నీరు చేరింది. కాలనీలన్నీ తటాకాలను తలపించాయి. ప్రధాన రహదారుల్లో ఎటుచూసిన వర్షపు నీరు భారీగా నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ప్రధాన రహదారుల్లోని లక్ష్మీపురం నుంచి సంగడిగుంట వరకు పారే ప్రధాన డ్రెయిను పీకల వాగు నిండిపోవడంతో మొత్తం డ్రెయినేజి నీరు, వర్షం నీరు కలిసిపోయి రహదారులపై పారింది. జిల్లా పరిషత్ ప్రాంగ ణంలో చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. జిల్లాలోని పలు చోట్ల పిడుగులు పడ్డాయి. భీకరమైన పిడుగుల శబ్దాలతో ప్రజలు భయానికి గురయ్యారు. గుంటూరులోని మూడు వంతెనల రహదారి, కరకర గుంట ఆర్‌యూబి వద్ద నీరు నిలిచింది. మార్కెట్ నుంచి గుజ్జనగుండ్ల వెళ్లడానికి కలెక్టరేట్ రోడ్డులో నీరు ఏరులై పారింది. బ్రాడీపేట 18వ అడ్డరోడ్డు నుంచి కంకరగుంట మార్గంలో పీకలవాడు డ్రెయిన్ పొర్లి దుకాణా ల్లోకి నీరు చేరింది. బ్రాడీపేట ఒకటో లైను మొత్తం, పాత గుంటూరు, సుద్దపల్లి డొంక రోడ్డు, సంగడిగుంట, లాలాపేట, కొత్తపేట, నెహ్రూనగర్ ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచింది.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. జిల్లా కేంద్రమైన నరసరావు పేటలో ఏకధాటిగా 3 గంటల వానతో పట్టణం జలమయమైంది. మురుగు కాల్వలు పొంగి నీరు రోడ్లమీదకొచ్చింది. సత్తెనపల్లి రోడ్డు స్టేడియం సమీపంలో పట్టణ ప్రధాన మురుగు కాల్వ పొంగి పొర్లడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కోటప్పకొండ రోడ్డు వెంగళరెడ్డి నగర్, లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్, నిమ్మతోట, పనసతోట ప్రాంతాలు జలమయమైయ్యాయి. పాత భవనాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, కూలే దశలో ఉన్న ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, తహశీల్దార్ కె.వేణుగోపాలరావు సూచించారు.